# పత్రికా ప్రకటన

17.12.2021

ద్రావిడ విశ్వవిద్యాలయం రాజీవ్ గాంధీ ఓపెన్ ఎయిర్ స్టేడియంలో సిఎం కప్-2021 పోటీలను శుక్రవారం ప్రారంభించారు. సిఎం కప్-2021 పోటీల్లో భాగంగా క్రికెట్, కబడ్డీ పోటీలను వర్సిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా క్రీడాకారులతో కలిసి క్రికెట్‌ను ఆడారు. క్రీడలను ఆడటం వలన ప్రశాంతత, మానసికోల్లాసం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఏదో ఒక క్రీడలో నైపుణ్యం సాధించాలని కోరారు. చదువులతో పాటు క్రీడలు విద్యార్థి దశ నుండే అవసరమని, క్రీడలకు ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించాలని సూచించారు.

చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ... సిఎం కప్-2021 మండల స్థాయి  పోటీల్లో గుడుపల్లెమండలాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఈ పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ పోటీలు 17.12.2021 నుండి 19.12.2021 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 15 ఏళ్ళు నిండిన బాలుర, బాలికలకు అర్హులని, పోటీల్లో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డులను వెంట తీసుకురావాలని సూచించారు. కేవలం గుడుపల్లెకు చెందిన క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**- డా.పి.మురళీకృష్ణారెడ్డి, పి.ఆర్.ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**



